# అత్యవసర పరిస్థితి అమలు.. వ్యక్తిగత స్వేచ్ఛ రద్దు

**దేశంలో నెలకొన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా (బాహ్య లేదా అంతర్గత) దేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రమాదం వాటిల్లుతుందని భావిస్తే, అలాంటి పరిస్థితిని అత్యవసర పరిస్థితిగా పరిగణిస్తారు. కొన్ని వ్యక్తిగత స్వేచ్ఛలు వాటంతటవే రద్దయితే ప్రాథమిక హక్కులు అమల్లోనే ఉంటాయి. అత్యవసర పరిస్థితి, దానికి సంబంధించి ప్రకరణలు సంక్షిప్తంగా...**



**గ్రూప్-డి ప్రత్యేకం**

**పాలిటీ**

**అత్యవసర పరిస్థితి-రాజ్యాంగ స్థానం**

- అత్యవసర పరిస్థితికి సంబంధించి అధికారాలను రాజ్యాంగంలో పొందుపరచాలని రాజ్యాంగ పరిషత్‌లో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, టి.టి. కృష్ణమాచారి, డా.బీఆర్ అంబేద్కర్ సమర్థించారు. జాతి ప్రయోజనాల దృష్ట్యా కేంద్రానికి ప్రత్యేక అధికారాలు అనివార్యమని, వీటిని జాగ్రత్తగా వినియోగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.
- వీటిని మృత ప్రకరణలుగా (Death Articles) పరిగణించవచ్చని వ్యాఖ్యానించారు. అయితే అత్యవసర అధికారాలను వ్యతిరేకించిన వారిలో ముఖ్యులు హెచ్.వి.కామత్, ప్రొ.కె.టి.షా, సి.డి. దేశ్‌ముఖ్.
- భారత రాజ్యాంగంలో 18వ భాగంలో ప్రకరణ 352 నుంచి 360 వరకు మూడు రకాలైన అత్యవసర పరిస్థితులకు సంబంధించి అంశాలను పేర్కొన్నారు.
- అసాధారణ పరిస్థితుల్లో దేశ సార్వభౌమత్వం, సమగ్రత, ఐక్యత, రక్షణలను పరిరక్షించడానికి అత్యవసర అధికారాలను పొందుపరచడం జరిగింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ అధికారాలు సంక్రమిస్తాయి.

**అత్యవసర పరిస్థితులు- రకాలు**

రాజ్యాంగంలో మూడు రకాల అత్యవసర పరిస్థితులను పేర్కొన్నారు.

1. జాతీయ అత్యవసర పరిస్థితి- ప్రకరణ 352
2. రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలన- ప్రకరణ 356
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి- ప్రకరణ 360

**జాతీయ అత్యవసర పరిస్థితి**

- జాతీయ అత్యవసర పరిస్థితిని రెండు కారణాల వల్ల విధించవచ్చు.

**బాహ్య కారణాలు**

- విదేశీ దాడి, యుద్ధం మొదలైన కారణాల వల్ల దేశ సమగ్రతకు భంగం కలిగినప్పుడు లేదా కలుగుతుందని రాష్ట్రపతి భావించినప్పుడు

**అంతర్గత కారణాలు**

- దేశంలో అంతర్గత కల్లోలం ఏర్పడినప్పుడు, తద్వారా దేశ ఐక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లుతుందని రాష్ట్రపతి భావించినప్పుడు అత్యవసర పరిస్థితి ప్రకటిస్తారు.
- 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా అంతర్గత కల్లోలం అనే పదాన్ని తొలగించి సాయుధ తిరుగుబాటు అనే పదాన్ని చేర్చారు.
- ప్రస్తుతం అంతర్గత కారణాల వల్ల అత్యవసర పరిస్థితి విధించాలంటే సాయుధ తిరుగుబాటు అనే కారణాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారు.

**గమనిక:** జాతీయ అత్యవసర పరిస్థితిని దేశ వ్యాప్తంగా కానీ దేశంలో కొన్ని ప్రాంతాల్లో కానీ లేదా ఒక రాష్ట్రంలో కానీ లేదా ఒక రాష్ట్రంలోని కొంత భాగంలో గానీ విధించవచ్చు. ఈ ఏర్పాటును 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

- ప్రధానమంత్రి అధ్యక్షతన గల క్యాబినెట్ స్థాయి మంత్రుల లిఖితపూర్వకమైన సలహా మేరకు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారు.
- క్యాబినెట్, లిఖితపూర్వక అనే పదాలను 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 352కు చేర్చడం జరిగింది. (ఈ సవరణకు పూర్వం మంత్రిమండలి సాధారణ సలహా మాత్రమే ఉండేది)
- రాష్ట్రపతి జారీ చేసిన అత్యవసర పరిస్థితిని పార్లమెంటు 30 రోజుల లోపే (జారీ చేసిన రోజు నుంచి) ప్రత్యేక మెజారిటీతో అంటే 2/3 వంతు హాజరై ఓటు వేయాలి. ఆ మెజారిటీ సభలోని మొత్తం సభ్యుల్లో సగానికంటే తగ్గరాదు.
- మౌలిక రాజ్యాంగంలో పార్లమెంటు రెండు నెలల్లోగా ఆమోదించాలని ఉండేది. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా దాన్ని ఒక నెలకు తగ్గించారు.
- రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించే సమయానికి లోక్‌సభ రద్దయినా లేదా విధించిన రోజు నుంచి 30 రోజుల లోపు అత్యవసర పరిస్థితిని ఆమోదించకుండా రద్దయినా తిరిగి కొత్త లోక్‌సభ ఏర్పడిన రోజు నుంచి 30 రోజుల లోపల రాష్ట్రపతి ఆదేశాన్ని లోక్‌సభ ఆమోదించాల్సి ఉంటుంది.
- ఈ మధ్య కాలంలో రాజ్యసభ ఆ తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉంటుంది. లేదంటే 30 రోజుల తర్వాత అత్యవసర పరిస్థితి దానంతట అదే రద్దవుతుంది.
- ఒకసారి పార్లమెంటు ఆమోదిస్తే జాతీయ అత్యవసర పరిస్థితి ఆరు నెలల వరకు అమల్లో ఉంటుంది. (ఆమోదించిన రోజు నుంచి).
- పార్లమెంటు అనుమతితో జాతీయ అత్యవసర పరిస్థితిని ఎన్ని పర్యాయాలైనా పొడిగించవచ్చు. (ప్రతి పొడిగింపు ఆరు నెలలే ఉండాలి).

**రెండు వేర్వేరు కారణాల వల్ల అత్యవసర పరిస్థితి విధించడం- ప్రకరణ 352(9)**

- రెండు వేర్వేరు కారణాల వల్ల ఒకేసారి అత్యవసర పరిస్థితి విధించడానికి మౌలిక రాజ్యాంగంలో అవకాశం లేదు.
- 1975లో 38వ రాజ్యాంగ సవరణ ద్వారా రెండు వేర్వేరు కారణాల వల్ల అత్యవసర పరిస్థితి విధించేందుకు అవకాశం కల్పించారు. ఉదా: 1971లో బాహ్య కారణాల వల్ల విధించిన అత్యవసర పరిస్థితి 1977 వరకు కొనసాగింది.
- ఈ పరిస్థితి అమల్లో ఉండగానే అంతరంగిక కారణాల ప్రాతిపదికన అత్యవసర పరిస్థితిని 1975, జూన్ 25న విధించారు.

**జాతీయ అత్యవసర పరిస్థితి రద్దు- ప్రకరణ 352(7, 8)**

- రాష్ట్రపతి మరొక ఆదేశం ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితిని రద్దు చేయవచ్చు.
- 1978లో 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం, జాతీయ అత్యవసర పరిస్థితి రద్దుకు సంబంధించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించిన తర్వాత అత్యవసర పరిస్థితిని రద్దు చేస్తాడు.

**లోక్‌సభ ప్రత్యేక తీర్మానం**

- లోక్‌సభ సమావేశంలో ఉంటే స్పీకర్‌కు నోటీస్ ఇచ్చి తీర్మానం చేస్తారు. ఒకవేళ లోక్‌సభ ఆ సమయానికి సమావేశంలో లేకపోతే లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో 1/10వ వంతు సభ్యులు, లోక్‌సభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్రపతికి నోటీసు ఇస్తారు.
- నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపే రాష్ట్రపతి లోక్‌సభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. లోక్‌సభ సాధారణ తీర్మానం మేరకు రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని రద్దు చేస్తారు.

**జాతీయ అత్యవసర పరిస్థితి-పర్యవసానాలు**

- జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు దేశంలో వివిధ అంశాలపై ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.
- కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ప్రభావం
- లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలపై ప్రభావం
- ప్రాథమిక హక్కులపై ప్రభావం
- ఆర్థిక సంబంధాలపై ప్రభావం

**కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై ప్రభావం**

- జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు కేంద్రం, రాష్ట్ర సంబంధాల మధ్య మౌలిక మార్పులు సంభవిస్తాయి. అవి..

**కార్యనిర్వాహక అధికారాలపై ప్రభావం**

- కేంద్ర కార్యనిర్వాహక వర్గం అధికారాలు విస్తృతమవుతాయి.
- రాష్ట్రాలకు అన్ని అంశాలపై కేంద్రం ఆదేశాలు జారీ చేస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు కావు. కానీ వాటి అన్ని అధికారాలు కేంద్ర నియంత్రణలోకి వస్తాయి.

**శాసన అధికారాలపై ప్రభావం**

- రాష్ట్ర జాబితాలోని అన్ని అంశాలపైన పార్లమెంటు చట్టాలు చేయవచ్చు కానీ రాష్ట్ర శాసనసభలు రద్దు కావు.
- పార్లమెంటు ఆ విధంగా రాష్ట్ర జాబితాలోని అంశాలపై చేసిన చట్టాలు అత్యవసర పరిస్థితి రద్దు చేసిన తర్వాత ఆరు నెలల వరకు అమల్లో ఉంటాయి. ఆరు నెలల తర్వాత రద్దవుతాయి.
- పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్ర జాబితాలో చేయవచ్చు.

**ఆర్థిక అధికారాలపై ప్రభావం**

- కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలు కూడా ప్రభావితం అవుతాయి. సాధారణ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్రాల మధ్య విభజించే వనరులు రద్దు కావచ్చు. లేదా కేంద్రానికి బదలాయించవచ్చు.

**లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలపై ప్రభావం**

- జాతీయ అత్యవసర పరిస్థితుల్లో లోక్‌సభ సాధారణ పదవీ కాలాన్ని ఒక సంవత్సరం వరకు పొడిగించవచ్చు. ఇలా ఎన్ని పర్యాయాలైనా పొడిగించవచ్చు. అయితే అత్యవసర పరిస్థితి రద్దయిన తర్వాత ఆరు నెలల కంటే ఎక్కువ పొడిగించటానికి వీలు లేదు.

**ప్రత్యేక వివరణ**

- 1975లో ఐదో లోక్‌సభ పదవీ కాలాన్ని పొడిగించారు.
- ఐదో లోక్‌సభ 1976, మార్చి 18 వరకు ముగియాల్సి ఉంది. అయితే దీన్ని 1977, మార్చి 18 వరకు పొడిగించారు. కానీ మధ్యలోనే 1977 జనవరి 18న రద్దు చేయడం జరిగింది.
- మొత్తానికి ఐదో లోక్‌సభ ఐదు సంవత్సరాల 10 నెలలు కొనసాగింది. ఇదే సుదీర్ఘ లోక్‌సభ.
- అలాగే రాష్ట్ర శాసనసభ పదవీ కాలాన్ని కూడా పార్లమెంటు ఒక సంవత్సరం వరకు పొడిగించవచ్చు. ఇలా ఎన్ని పర్యాయాలైనా పొడిగించవచ్చు.

**గమనిక:** అత్యవసర పరిస్థితి కారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐదో అసెంబ్లీని కూడా 1977–78 వరకు ఒక సంవత్సరం పొడిగించారు.

- కేరళ అసెంబ్లీ పదవీ కాలాన్ని కూడా రెండు సార్లు పొడిగించారు.

**ప్రాథమిక హక్కులపై ప్రభావం**

- జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు ప్రాథమిక హక్కులపై ప్రభావాన్ని ప్రకరణ 358, 359లో వివరించారు.
- ప్రకరణ 19లో పేర్కొన్న ప్రాథమిక హక్కులపై అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని గురించి ప్రకరణ 358 తెలుపుతుంది.
- ప్రకరణ 358 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు ప్రకరణ 19లో పేర్కొన్న ఆరు వ్యక్తిగత స్వేచ్ఛలు వాటంతట అవే రద్దవుతాయి.
- ప్రభుత్వం ఈ స్వేచ్ఛలపై పూర్తిగా పరిమితులు విధించవచ్చు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందని న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీలు లేదు.
- అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత ప్రకరణ 19లోని స్వేచ్ఛలు వాటంతట అవే పునరుద్ధరించబడతాయి. రద్దయిన కాలంలో జరిగిన సంఘటనలు/ఉల్లంఘనలను ప్రశ్నిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి వీలులేదు.
- 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ స్వేచ్ఛలపై కొన్ని పరిమితులు విధించారు. బాహ్య కారణాల వల్ల అత్యవసర పరిస్థితిని ప్రకటించినప్పుడు మాత్రమే ప్రకరణ 19లోని స్వేచ్ఛలు పరిమితమవుతాయి.
- సాయుధ తిరుగుబాటు కారణంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించినప్పుడు వీటిపైన ప్రభావం ఉండదు.
- అత్యవసర పరిస్థితికి సంబంధించిన చట్టాలకు మాత్రమే పరిరక్షణ ఉంటుంది. ఇతర చట్టాల ద్వారా స్వేచ్ఛలపై పరిమితులు విధించడానికి వీలు లేదు.
- ప్రకరణ 359 ఇతర ప్రాథమిక హక్కులపై ప్రభావాన్ని గురించి తెలుపుతుంది.
- ప్రకరణ 359 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ప్రాథమిక హక్కులు వాటంతటవే రద్దు కావు.
- నిర్దేశించిన కాలపరిమితికి ఒక నోటిఫికేషన్ ద్వారా వాటి అమలును రాష్ట్రపతి రద్దు చేస్తారు. ఈ సందర్భంలో ప్రాథమిక హక్కుల అమలు మాత్రమే రద్దవుతుంది.
- ప్రకరణ 359 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటిస్తే ప్రాథమిక హక్కుల అమలు ఉండదు. కానీ ప్రకరణలు 20, 21 రద్దు నుంచి మినహాయిస్తారు. వాటి అమలు ఉంటుంది.
- ప్రత్యేక వివరణ: 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 359 ప్రభావాన్ని కొంతవరకు పరిమితం చేశారు.

**జీవీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఏఎల్‌లో...

**బెంగళూరులోని సీఎస్ఐఆర్-నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్ (ఎన్ఏఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 36
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 11
- వెబ్‌సైట్: https://www.nal.res.in

### మెడికల్ కోర్సుల ప్రవేశాలు...

**బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్‌లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సులు: పీహెచ్‌డీ, పీడీఎఫ్, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఫెలోషిప్ కోర్సులు, ఎంఫిల్, ఎండీ, పీడీ డిప్లొమాలు
- అర్హతలు, ఎంపిక, దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: http://www.nimhans.ac.in

### సీబీఆర్ఐలో...

**సీఎస్ఐఆర్- సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీబీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 31
- పోస్టులు: ప్రిన్సిపల్ సైంటిస్ట్, సీనియర్ సైంటిస్ట్, సైంటిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 4
- వెబ్‌సైట్: www.cbri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- హైకోర్టు పరీక్షల ప్రత్యేకం, గ్రూప్–డి : జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఇంటర్ ఎకనామిక్స్ మోడల్ పేపర్స్



**మొదటి సంవత్సరం పేపర్-1**
**సమయం: 3 గంటలు**
**మొత్తం మార్కులు: 100**

**I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each**

- కింది ప్రశ్నల్లో ఏ మూడింటికైనా 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి.

(3X10=30)

1. Describe the low of diminishing marginal utility, its limitations and importance
   - క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని తెలిపి దాని పరిమితులను, ప్రాధాన్యతను వివరించండి.
2. Critically examine the law of variable proportions
   - చరానుపాతాల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. Explain the meaning of perfect competition Illustrate the mechanism of price determination under perfect competition
   - సంపూర్ణ పోటీ అర్థాన్ని వివరించండి. సంపూర్ణ పోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి.
4. What are the various methods of calculating national income. Explain them
   - జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులు ఏమిటి? వాటిని వివరించండి.
5. Explain the keynesian theory of employment
   - కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి.

**సెక్షన్–బి**

**II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each**

- కింది ప్రశ్నల్లో ఏ ఎనిమిదింటికైనా 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (8X5=40)

6. Distinguish between Micro and Macro economics
   - సూక్ష్మ, స్థూల అర్థశాస్త్రాలను విభేదించండి.
7. Analyse the characteristics of wants
   - కోరికల లక్షణాలను విశ్లేషించండి.
8. Illustrate the reasons for negative sloping demand curve.
   - డిమాండ్ రేఖ రుణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి.
9. Explain the various types of price elasticities of demand
   - ధర డిమాండ్ వ్యాకోచత్వంలోని రకాలను వివరించండి.
10. Explain the concept of returns to scale
    - తరహానుసరించి ప్రతిఫలాల భావనను వివరించండి.
11. Describe the classification of markets
    - మార్కెట్ వర్గీకరణను విశదీకరించండి.
12. What are the determining factors of real wages
    - వాస్తవిక/నిజ వేతనాన్ని నిర్ణయించే కారకాలు ఏమిటి?
13. What are the factors that determine National Income
    - జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి?
14. Point out the Redemption Methods of Public dept.
    - ప్రభుత్వ రుణ విమోచన పద్ధతులను పేర్కొనండి.
15. Define money and explain the functions of Money
    - ద్రవ్యాన్ని నిర్వచించి, ద్రవ్యం విధులను వివరించండి.
16. What is the relationship between Economic and Statistics
    - అర్థశాస్త్రానికి, గణాంకశాస్త్రానికి గల సంబంధం ఏమిటి?
17. What are the characteristics of a good average
    - ఆదర్శ లేదా మంచి సగటుకు ఉండాల్సిన లక్షణాలు ఏమిటి?

**సెక్షన్–సి**

**III. Answer ANY FIFTEEN of the following questions in not exceeding 5 lines each**

**కింది ప్రశ్నల్లో ఏవేని పదిహేనింటికి 5 పంక్తులకు మించకుండా సమాధానాలురాయండి.**

(15X2=30)

18. Producer goods — ఉత్పాదక వస్తువులు
19. Wealth — సంపద
20. Cardinal Utility — కార్డినల్ ప్రయోజనం
21. Price line/Budget line — ధర రేఖ/బడ్జెట్ రేఖ
22. Demand function — డిమాండ్ ఫలం
23. Giffen's paradox — గిఫెన్ వైపరీత్యం
24. Cross Demand — జాత్యంతర డిమాండ్
25. Selling cost — అమ్మకం వ్యయాలు
26. Average cost — సగటు వ్యయం
27. Contract rent — కాంట్రాక్ట్ భాటకం
28. Net Interest — నికర వడ్డీ
29. Per capita income — తలసరి ఆదాయం
30. GST — జీఎస్‌టీ
31. Federal Finance — ఫెడరల్ విత్తం
32. Over Draft — ఓవర్ డ్రాఫ్ట్
33. Barter system — వస్తు మార్పిడి పద్ధతి
34. Near money — సమీప ద్రవ్యం
35. Pie chart — పై చిత్రం
36. Advantages of diagrams — చిత్రపటాల ప్రయోజనాలు
37. What is the Geometric mean of two numbers 4 and 16 — 4, 16 ల గుణ మాధ్యమం విలువ ఎంత?

**ద్వితీయ సంవత్సరం**
**సమయం: 3 గంటలు**
**మొత్తం మార్కులు: 100**

**సెక్షన్–ఎ**

**I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each.**

- కింది ప్రశ్నల్లోని ఏవేని మూడింటికైనా 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (3X10=30)

1. Analize critically the characteristics of developing Economics with special reference to India.
   - భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. How can inequalities in the distribution of Income and wealth be reduced.
   - ఆదాయ సంపద పంపిణీలోని అసమానతలను ఏవిధంగా తగ్గించగలరో తెలియజేయండి.
3. Describe the causes for low productivity in agriculture
   - వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి.
4. Critically examine the industrial policy resolution 1991.
   - పారిశ్రామిక విధాన తీర్మానం 1991ను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
5. Brifly explain the development and welfare programmes of the Government of Telangana.
   - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించండి.

**సెక్షన్–బి**

**II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each.**

**కింది ప్రశ్నల్లో ఏవేని ఎనిమిదింటికి 20 పంక్తులకు మించకుండా సమాధానం రాయండి.**

(8X5=40)

6. Describe the family planning programme in India.
   - భారతదేశంలోని కుటుంబ నియంత్రణ పథకాన్ని విశదీకరించండి.
7. Examine the causes for poverty in India (any five).
   - భారతదేశంలో పేదరికానికి గల కారణాలను పరిశీలించండి.
8. Write a note on NITI Aayog.
   - నీతి ఆయోగ్‌పై లఘు వ్యాఖ్యను రాయండి.
9. What are the causes of Rural indebtedness.
   - గ్రామీణ రుణ గ్రస్తతకు గల కారణాలు ఏవి?
10. What are the defects of agricultural merketing in India.
    - భారతదేశ వ్యవసాయ మార్కెటింగ్‌లో గల లోపాలు ఏవి?
11. Write a note on demonetization in India.
    - భారతదేశంలో నోట్ల రద్దు గురించి రాయండి.
12. What are the reasons for industrial Backwardness in India.
    - భారతదేశంలో పారిశ్రామిక వెనుకబాటుతనానికి కారణాలు ఏవి?
13. What are the major objectives of LIC.
    - జీవిత బీమా సంస్థ లక్ష్యాలను తెలపండి.
14. Assess the role of international trade on Indian Economy.
    - భారతదేశ ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ వర్తక పాత్రను అంచనా వేయండి.
15. Why should we protect the environment
    - పర్యావరణాన్ని ఎందుకు సంరక్షించాలి.
16. Discuss the importance of kaleshwaram project
    - కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను చర్చించండి.
17. Write brief note on education profile of the Telangana State.
    - తెలంగాణ రాష్ట్రంలో విద్యా తీరుతెన్నులను క్లుప్తంగా వ్యాఖ్యానించండి.

**సెక్షన్–సి**

**III. Answer ANY FIFTEEN of the following questions in not exceeding 5 lines each.**

**కింది ప్రశ్నల్లో ఏవేని 15 ప్రశ్నలకు ఐదు పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి.** (15X2=30)

18. Economic growth — ఆర్థిక వృద్ధి
19. Self-Reliance — స్వావలంబన
20. Infant mortality rate — శిశు మరణాల రేటు
21. Janani Suraksha Yojana — జననీ సురక్ష యోజన
22. Percapita income — తలసరి ఆదాయం
23. Disguised unemployment — ప్రచ్ఛన్న నిరుద్యోగిత
24. Inclusive growth — సమ్మిళిత వృద్ధి
25. Balanced Reginal Development — సంతులిత ప్రాంతీయ అభివృద్ధి
26. Green Revolution — హరిత విప్లవం
27. NABARD — నాబార్డ్
28. Liberalization — సరళీకరణ
29. Tertiary sector — తృతీయ రంగం
30. Water transport — జల రవాణా
31. FDI — ఎఫ్‌డీఐ
32. Balance of trade — విదేశీ వర్తక సంతులనం
33. Invisible — అదృశ్యాంశాలు
34. Sustainable development — సుస్థిరమైన అభివృద్ధి
35. Eco-system — ఆవరణ వ్యవస్థ
36. Rythu bandhu — రైతుబంధు
37. TS-Ipass — టీఎస్ ఐపాస్



**పానుగంటి కేశవ రెడ్డి**
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008